లక్ష్మయ్యకు ఏమనాలో తోచలేదు, దొర అన్న మాటలపై నమ్మకం పోవడం లేదు, నీ కొడుక్కు ఉద్యోగం ఇస్తానన్న ఒక్క మాట చాలు, దొర మంచివాడనుకోనేందుకు. ఇవి లక్ష్మయ్య మనసులోని మాటలు.

"అప్పుడేదో జరిగింది ఆ సంగతి ఇప్పుడెందుకు, నీకు ఉద్యోగం వస్తుంది, పోయి కలువు."

నేను వెళ్ళను.

ఎందుకు వెళ్ళవు ?

నేను ఉద్యోగం చేయను.

ఏం పని ?

కూలి పని.

అందుకే పనికొసావు, చిన్నప్పుడునుండి కన్నుల్లో వత్తులేసుకొని పెంచినందుకు మంచి సమర్థుడవైతివని మురిసిపోతున్నురా అని ఆవేశంగా అంటూనే గుండె చేత్తో పట్టుకొని కూలబడ్డాడు.

అయ్యో అని అంటూనే అందుకొని బెడ్ పై చేర్చాడు.

అన్నయ్యా ! తండ్రిగారి స్థితి దిన దినం క్షీణిస్తున్నది విశ్రాంతి అవసరమని డాక్టరుగారు చెప్పారు తండ్రి గారికి అదే కరువయ్యింది.

మౌనమే సమాధానమిచ్చింది రాములుకు దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

* * *

సర్పంచ్ వచ్చి రాములుని తన వలలో వేసుకున్నడు. రాములు ఆశయం మట్టిపాలయింది. పరిస్థితి తన ఆదర్శానికి ఎదురైంది. అంతే, మళ్ళీ దొరే సర్పంచ్.

## గమనిక

''కథాంజలి''లో వెలువడే కథలన్నీ కేవలము కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలికు మేము ఏమాత్రము బాధ్యులు కాదు.

—సంపాదకుడు.

# అప్పటికి - - ఇప్పటికి ?

* రచన : ''స్వాతి'' *

గోపాల్ ఒక చిన్న రచయిత. కాని ఇంత వరకు ఒక కథకూడ ప్రచురింపబడలేదు. జోకులు మాత్రం ప్రచురింపబడ్డాయి. అవి కూడ అతని కలం పేరుతో ప్రచురింపబడ్డాయి.

ఒక చల్లని సాయంకాలం దాదాపు ఆరు గంటలు అయివుంటుంది, గోపాల్ మ్యాట్నీ చూసి వస్తున్నాడు, అతడు ఇల్లు చేరేలోగా అతనికి ఒక మంచి అయిడియా వచ్చింది.

ఇంటికి రాగానె కాగితం, కలం తీసుకొని తన ఊహను ఒక చిన్న కథగా మలిచాడు, ఆ కథను యువ రచయితలకు ప్రోత్సాహమిస్తామని ప్రకటించిన ఒక ప్రముఖ పత్రికకు పంపించాడు తన కలం పేరుతో. ఆ కథ ప్రచురించబడుతుందనె ఆశ వుంది.

తన కథ పంపినప్పటినుంచి వారం వారం పత్రికను చూడడం అతని హాబిగా మారింది.

గోపాల్ కథను పంపించి రెండు మాసాలు దాటింది, ఆ కథ ఆ పత్రికలో ప్రచురింపబడ లేదు, తిరిగి రాలేదు, అప్పుడు గోపాల్‌కు ఒక చిన్న అనుమానం వచ్చింది, ఇంతకూ ఆ కథ పత్రికవాళ్ళకు చేరిందో! లేదో! అని.

అప్పుడు గోపాల్ పోస్టు అఫీసు కెళ్ళి, రెండు కవర్లు కొని ఆ పత్రికవాళ్ళ కొరకు ఉత్తరం వ్రాశాడు, అదే కవర్లో తన స్వంత అడ్రస్ గల కవరుకూడ పెట్టి పోస్టు చేశాడు,




పది రోజులు గడచిపోయాయి. గోపాల్ ఆఫీసునుంచి ఇంటికి రాగానె అతని రూంలో కవరు వుంది. ఆ కవరులో అతని కథ తిరిగొచ్చింది, కథ తిరిగొచ్చినందుకు గోపాల్ నిరుత్సాహపడలేదు. కాని ఆలస్యంగా తిరిగి పంపినందుకు బాధ పడ్డాడు.

గోపాలుకు ఆవూరినుంచి ట్రాన్స్‌ఫర్ అయింది. గోపాలు కథలు రాస్తూనె వున్నాడు. ఆ "తిరిగొచ్చిన కథ" ను మాత్రము ఏ పత్రికకు పంపలేదు.

తన కలం పేరుతో కలిసి వస్తాలేదు అనుకొని, తన స్వంత పేరుతో ఒక ప్రముఖ పత్రిక నిర్వహిస్తుకొన్న 'దీపావళి కథల పోటీ' కి పంపించాడు.

ఒక రోజు గోపాలు ఆఫీసునుంచి యింటికి రాగానే అతని రూమ్‌లో పత్రికవాళ్ళదగ్గరనుంచి వచ్చిన కవరుంది. తన కథ తిరిగొచ్చింది అని అనుకొన్నాడు. ఆ వుత్తరాన్ని అలాగే పెట్టాడు. చూడాలంటే భయంవేసింది.

భోజనం చేసి, పేపర్ చూస్తున్న గోపాలుకు ఆ కవరు తనకు తిరిగివచ్చిన కథనే, కదా! అని అనుమాన మొచ్చింది. ఆ కవరు చూడా లని కోరిక కలిగింది. ఆ కవరు విప్పిచూశాడు. ఆ వుత్తరంలోని సారాంశం—మీ కథకు ప్రథమ బహుమతి వచ్చింది. మీ ఫోటో, జీవిత విశేషాలు పంపించమని వుంది.

సంతోషంతో అప్పుడే తన ఫోటో, విశేషా లను ఆ పత్రికవాళ్ళకు పంపించాడు.

నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు గోపాలు ఒక పేరున్న రచయిత. గోపాలు కథలు చాల పత్రికలలో అచ్చు అవుతున్నాయి.

ఒక రోజు గోపాలుకు ఒక పత్రికవాళ్ళ నుంచి వుత్తర మొచ్చింది. ఆ పత్రిక జన్మదిన సంచికకు ఒక కథను పంపించమని దాని సారాంశం.

గోపాలు ఆ రాత్రే ఒక కథను ఫేర్ చేసి ఆ పత్రికవాళ్ళకు పంపాడు.

ఆ కథ, ఆ పత్రిక జన్మదిన సంచికలో ప్రత్యేక ఆకర్షణగా ప్రచురితమైనది.

ఇంతకు ఆ కథ ఏమిటో తెలుసా?

"గోపాలు తొలిసారిగా పంపిన కథ" (తిరిగొచ్చిన కథ).

ఆ పత్రిక అదే కథను మొదట తిప్పి పంపించింది కాని, ఇప్పుడు ఆ పత్రిక ప్రచురించింది.

అప్పటికి ఇప్పటికి ఎంత తేడా?